www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 229 | శుక్రవారం | 17- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### జనగామలో ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్పాస్ పీర్జి నిర్మించి ప్రజలకు సహకరించాలి



3

## విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి

- సింగపూర్ లో 3 రోజులు
- దావోస్ లో 3 రోజులు
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం వార్షిక సదస్సు
- భారీ పెట్టుబడుల లక్ష్యంగా పర్యటన
- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఫ్యూచర్ సిటీ పై ఫోకస్



తొలిఅడుగు, హైదరాబాద్ : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బృందం గురువారం రాత్రి విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఈ పర్యటనలో ఉంటారు. ఢిల్లీ నుంచి గురువారం రాత్రి 10 గంటలకు బయల్దేరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్ కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో సింగపూర్ లో మూడు రోజులు పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్ లో రివర్ ఫ్రంట్ ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్ కు చేరుకుంటుంది. 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో

2

## బీజాపూర్‌లో ఐఈడీ బ్లాస్ట్



తొలిఅడుగు, ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలడంతో భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కోబ్రా యూనిట్‌లో పని చేస్తున్న మృదుల్ బర్మన్, మహ్మద్ ఇషాక్‌కు కాళ్లకు గాలయ్యాయయి. వెంటనే వారిని

2

## 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమో దం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వ ంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావే శమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయా లు తీసుకున్నది. నరేంద్ర

2


## ఇస్రో సరికొత్త రికార్డ్



తొలిఅడుగు, నెల్లూరు : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది ఇస్రో. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. స్పేడెక్స్

2

## 18న ఆంధ్రప్రదేశ్ పర్యటనకు అమిత్ షా



తొలిఅడుగు, అమరావతి : కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం (18వ తేదీ) ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. కృష్ణా జిల్లా , గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణా లను కేంద్ర హోం

2

## ఆ సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు

### మోదీ, రేవంత్ రెడ్డిపై కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



తొలిఅడుగు, వరంగల్ : ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి.. బీసీ రాజ్యాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్‌లో మీడియాతో కేఏ పాల్ మాట్లాడారు. వరంగల్‌లో మీట్ ది ప్రెస్

2

## కొల్లేరు ఆక్రమణలపై విచారణ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కొల్లేరు ఆక్రమణలపై సుప్రీంకోర్టులో ఇవాళ(గురువారం) విచారణ జరిగింది. మూడు నెలల్లో కొల్లేరు ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం నివేదించింది. కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

2

## యుద్ధానికి తెర



తొలిఅడుగు, డెస్క్ : గత 15 నెలలుగా ఇజ్రాయెల్-హమాస్ ఉగ్రవాదుల మధ్య జరుగుతున్న యుద్ధానికి తెరపడింది. ఇరు వర్గాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్టు బుధవారం మధ్యవర్తులు ప్రకటించారు. కొన్ని వారాల క్రితం నుంచి

2

### కృష్ణా నదీ జలాల విషయంలో

## ఏపీకి బిగ్ రిలీఫ్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. నీటి వాటాల పంపిణీపై కృష్ణా నదీ జలాల ట్రైబ్యునల్‌లో ఉపశమనం లభించింది. ఈ విషయంలో ఏపీ వాదనలతో ట్రైబ్యునల్ ఏకీభవించింది. 2023 ఆర్డినెన్స్ ప్రకారం నీటి కేటాయింపులపై.. విడివిడిగా వాదనలు వినేందుకు ట్రైబ్యునల్ సమ్మతి తెలిపింది. ఫిబ్రవరి 19, 20, 21 తేదీల్లో మూడు రోజులపాటు.. రాష్ట్ర వాదనలు వినేందుకు ట్రైబ్యునల్ అంగీకారం తెలిపింది. తొలుత విభజన చట్టంలోని సెక్షన్ 89 మేరకు.. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై వాదనలు వినిపించారు. 811 టీఎంసీల్లో ఏపీ వాటా 512 టీఎంసీలను కొనసాగించాలన్న ఏపీ వాదనలు వినేందుకు ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చింది. అయితే, ఈ మొత్తం నీటిలో తెలంగాణకు 299 టీఎంసీలు మాత్రమే దక్కుతాయని ఏపీ వాదనలు వినిపించనుంది.

## ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్

### బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య తోపులాట.. బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



తొలిఅడుగు, హైదరాబాద్ : బషీర్‌బాగ్ ఈడీ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణకు హాజరైన నేపథ్యంలో ఈడీ ఆఫీస్‌కు భారీ ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని తన నివాసం నుంచి ఉదయం 10 గంటలకు బయల్దేరిన కేటీఆర్.. బషీర్‌బాగ్‌లోని ఈడీ ఆఫీస్‌కు చేరుకున్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, ఈ నెల 7న విచారణకు కేటీఆర్ హాజరవాల్సి ఉన్నది. అయితే ఏసీబీ కేసును కొట్టివేయాలని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసిన నేపథ్యంలో.. తీర్పు వచ్చేవరకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో 16న విచారణకు రావాలంటూ ఈడీ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు

2

## చీఫ్ గెస్ట్‌గా ఇండోనేషియా అధ్యక్షుడు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవా సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా గురువారం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు

2

# బీజాపూర్‌లో ఐఈడీ బ్లాస్ట్

మొదటిపేజీ తరువాయి బీజాపూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి రాయ్‌పూర్‌కు రెఫర్ చేశారు. సమాచారం మేరకు.. బసగూడ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో పుట్కేల్ క్యాంప్ నుంచి సీఆర్‌పీఎస్, కోబ్రా సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో నక్సల్స్ అమర్చిన ఐఈడీ పేలడంతో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ప్రస్తుతం ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 12న జంగ్లా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని జాగూర్ సమీపంలో నక్సలైట్లు ఐఈడీని పేల్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు డీఆర్జీ సైనికులు గాయపడగా.. ఇద్దరినీ చికిత్స కోసం రాయ్‌పూర్‌కు తరలించారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# యుద్ధానికి తెర

మొదటిపేజీ తరువాయి ఖతార్ రాజధానిలో ఎడతెరపి లేకుండా జరిగిన చర్చల అనంతరం ఈ కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా హమాస్ చేతిలో ఉన్న డజన్ల కొద్దీ బందీలను విడతల వారీగా విడుదల చేస్తారు. అలాగే ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న వందలాది పాలస్తీనా ఖైదీలను ఆ దేశం విడుదల చేస్తుంది. అలాగే గాజా యుద్ధం కారణంగా దేశం విడిచిపోయిన వేలాది మంది తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. అలాగే యుద్ధం కారణంగా ధ్వంసమైన ప్రాంతాలకు మానవతా దృష్టితో సాయం అందజేస్తుంది. ఒప్పందం జరిగిన విషయాన్ని ముగ్గురు అమెరికా అధికారులు, ఒక హమాస్ ప్రతినిధి నిర్ధారించగా, పూర్తి వివరాలు రావాల్సి ఉందని ఇజ్రాయెల్ సీనియర్ అధికారి తెలిపారు.

# 18న ఆంధ్రప్రదేశ్ పర్యటనకు అమిత్ షా

ప్రారంభించనున్నారు. శనివారం రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరానికి వస్తారు. ఆ రోజు రాత్రి ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేస్తారు. 19న ఉదయం ఎన్ఐడీఎం కేంద్రం, ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్‌ను ఆయన ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తదితరులు పాల్గొంటారు. ప్రారంభోత్సవం తర్వాత అమిత్ షా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్మించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌తో పాటు పదో బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ క్యాంపులను అమిత్ షా ప్రారంభిస్తారు. ఇవి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనివి కావడంతో ఆయన ప్రత్యేకంగా వస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా కూడా ఆసక్తి రేపుతోంది. అమిత్ షా పర్యటన కోసం ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సాధారణంగా రాజకీయాలను అమిత్ షానే పట్టించుకుంటుంటారు. పాలన పరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజీగా ఉంటారు. అయితే అంతిమ నిర్ణయం తీసుకునేది ప్రధాని మోదీనే. పనులన్నీ చక్కబెట్టేది అమిత్ షా. ఏపీ పర్యటనలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఈ ముగ్గురి మధ్య రాజకీయ చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి ఏడు నెలలు గడుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పరిస్థితులను చక్కదిద్దుతూ ముందుకు సాగుతున్నారు. వైఎస్సార్ సీపీ నిర్వాకాల కారణంగా ఎన్నో బ్యాక్ లాగ్స్ పెండింగ్‌లో ఉన్నాయని .. వాటిని క్లియర్ చేయాల్సి ఉందని అంటున్నారు.

# చీఫ్ గెస్ట్‌గా ఇండోనేషియా అధ్యక్షుడు

మొదటిపేజీ తరువాయి ఇండోనేషియా అధ్యక్షుడు రిపబ్లిక్ వేడుకలకు హాజరవుతున్నట్లు తెలిపింది. ఈ క్రమంలో ఇండియాలో ఇండోనేషియా ప్రెసిడెంట్ జనవరి 25, 26 తేదీల్లో పర్యటించనున్నారు. 2024 అక్టోబర్‌లో ప్రబోవో సుబియాంటో ఇండోనేషియా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. భారత్‌లో ఆయన అడుగుపెట్టడం ఇదే తొలిసారి అని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు దోహద పడుతుందని తెలిపింది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలను చర్చించడానికి అవకాశాన్ని కల్పిస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. సుబియాంటో 2020లో ఇండోనేషియా రక్షణ మంత్రిగా న్యూఢిల్లీని సందర్శించారు. కాగా 1950 నుంచి భారత్ తన మిత్ర దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. 1952, 53, 66ల్లో మాత్రమే విదేశీ అతిథులు లేకుండా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. 2024లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ ముఖ్య అతిథిగా రాగా.. 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎల్-సిసిని అతిథిగా వచ్చారు. 2021, 2022 సంవత్సరాల్లో కరోనా కారణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథులను ఆహ్వానించలేదు. అంతకుముందు 2020లో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో, 2019లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2018లో ఆసియా దేశాలకు చెందిన 10 మంది నాయకులు వచ్చారు. 2017లో అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ రాగా.. 2016లో ఫ్రెంచ్ అప్పటి అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హెలాండే, 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2007లో పుతిన్(రష్యా), 2008లో నికోలస్ సర్కోజీ(ఫ్రాన్స్) హాజరయ్యారు.

# ఇస్రో సరికొత్త రికార్డ్

మొదటిపేజీ తరువాయి ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో ఈరోజు (గురువారం) ఎక్స్ వేదికగా వెల్లడించింది. గత డిసెంబర్ 30న షార్ నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సీ 60 పీఎస్ఎల్వీలో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపించింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ బయలుదేరిన 15 గంటల 9 నిమిషాలకు స్పేడెక్స్ 1బీ, 15 గంటల12 నిమిషాలకు స్పేడెక్స్ 1ఏ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తరువాత వీటి డాకింగ్ కోసం మూడు సార్లు ప్రయత్నించగా పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు ఈరోజు(గురువారం) వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈ క్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకువచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్‌ను మొదలుపెట్టారు. ఇది విజయవంతం అయినట్లు ఇస్రో తమ పోస్టులో తెలియజేసింది. దీని కోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటి వరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. ఈ ప్రయోగంతో ఈ తరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. మొత్తానికి ఇస్రో మరో మైలురాయి చేరింది. రెండు ఉపగ్రహాలను సాంకేతికంగా అనుసంధానం చేసే వరుసలో భారత్ చేరింది. అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ అనేది శాస్త్ర, సాంకేతికపరంగా చాలా క్లిష్టమని చెప్పుకోవచ్చు. కానీ ఇస్రో మాత్రం స్పేడెక్స్ డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసి అంతరిక్షంలో రెండు శాటిలైట్స్‌ను దగ్గరకు చేర్చి మరోసారి ప్రపంచ దేశాలకు భారత్ సత్తా ఏంటో చూపించింది. చైనా, రష్యా, అమెరికా సరసన భారత్‌ను చేర్చి ప్రతి భారతీయుడు గర్వించేలా చేసింది ఇస్రో. దాదాపు వందకిలోల మీటర్ల వేగాన్ని ఒక్కసారిగా 0.013 కిలోమీటర్ల వేగానికి తగ్గించి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. 220 కేజీల బరువున్న ఒక్కో శాటిలైట్‌ను ఒక్కచోటకు చేర్చి కలిపారు. రెండు ఉపగ్రహాలను ఒకదగ్గరకు చేర్చడంలో ఇస్రో సక్సెస్ అవడంతో ఇస్రోలో సంబరాలు చేసుకుంటున్నారు.

# విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి

మొదటిపేజీ తరువాయి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతోంది.

# ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్

ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన విచారణకు హాజరయ్యారు.అంతకుముందు.. ఫార్ములా-ఈ కార్ రేస్‌ను తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ టంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. 'ఫార్ములా రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ-మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా నేను భావిస్తాను. ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపింది. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలి. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం పంపిన రూ.46 కోట్లు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగింది. కేవలం బ్యాంకు లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉంది. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి నయా పైసాకూ లెక్క ఉంది. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉంది?. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లింది.

# ఆ సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు

మొదటిపేజీ తరువాయి పెట్టకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను అడ్డుకున్నారని కేఏ పాల్ ఆరోపణలు చేశారు. సదాశివపేటను అభివృద్ధి చేసినట్టు వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి.. 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తాను. సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని పాల్ పేర్కొన్నారు. కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన ట్యాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక అదానీకి కట్టబెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పులు పెరుగుతున్నాయి. ప్రజలు కష్టాల పాలవుతున్నారు అని పాల్ పేర్కొన్నారు. రెడ్ల పార్టీల్లోని బీసీలు బయటకు రండి.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొడదాం. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదు. రాబోయే ఎన్నికల్లో తాను సీఎం అవుతానని కేఏ పాల్ ప్రకటించుకున్నారు.

## కొల్లేరు ఆక్రమణలపై విచారణ

గత ఏడాది డిసెంబర్‌లో విచారణ తర్వాత చేపట్టిన కార్యాచరణను సుప్రీంకోర్టు దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. కొల్లేరు సరిహద్దులు వచ్చే మూడు నెలల్లో ఖరారు చేయనున్నట్లు కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు సుమారు 5వేల ఎకరాల్లో ఆక్రమణలు తొలగించినట్లు ప్రభుత్వం తెలిపింది. మిగిలిన ఆక్రమణలు కూడా తొలగించే పనిలో ఉన్నట్లు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్‌ని పరిశీలించి.. తదుపరి నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# జనగామలో ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు సహకరించాలి

– సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



తొలిఅడుగు, జనగామ, జనవరి 16 : జనగామ లో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని గురువారం జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా జరిగింది అనంతరం ఏవో మల్సూర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ... జనగామ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి బాణాపురం ఇందిరమ్మ కాలనీ ఏసీ రెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ మూడవ విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లముల పెంబర్తి సిద్దంకి పెదరాంచెర్ల చౌదర్పల్లి శ్రీనివాసపురం పోచన్నపేట కలుపుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రహదారికి కలుస్తుందని. ఈ బీటీ రోడ్డు ఉన్నది ఎన్ హెచ్ 163 హైదరాబాద్ టు వరంగల్ బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఈ నిర్మాణంలో భాగంగా కడుతున్న రోడ్డుపై బాణాపురం దగ్గర అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించకపోవడం ఈ గ్రామాలకు నడిచి వెళ్లే చిన్నపిల్లలు మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నుండి అటు నుండి గాని ఇటు నుండి గాని వెళ్తున్నా వాహనాలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని అన్నారు ఇప్పటికైనా సివిల్ ఇంజనీర్లు మరియు కలెక్టర్ గారు జెసి చేసుకొని అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే గ్రామాల ప్రజలను అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు, యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, పోతుకునూరి ఉపేందర్, బోడ నరేందర్, బిట్ల గణేష్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం, లింగం, పందిళ్ళ కళ్యాణి, బూడిద ప్రశాంత్, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్ , నాయకులు ధర్మ భిక్షం ధరావత్ మహేందర్ పుతుకూనూరి కనుక చారి బండ సౌందర్య బూడిద అంజమ్మ శివరాత్రి రాజు చీర శీను మేడ ఆనందం కంటి ఆంజనేయులు బొల్లం దయాసాగర్ చింతల బాబు గంగారవేణి మల్లేష్ రాజ్ రేణుక భవాని లక్ష్మి సుజాత సుధాకర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ యుగంధర్ గౌడ్



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ, జనవరి : 16 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గురువారం రోజున స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్ చేతుల మీదుగా ప్రజా సాక్షి క్యాలెండర్ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, బిజెపి నాయకులు రాచకొండ కృష్ణ, రిపోర్టర్లు దంతూరి లక్ష్మయ్య గౌడ్, దంతూరి శ్రీనివాస్ గౌడ్, చౌట వెంకటేష్ గౌడ్, దంతూరి గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అలనాటి మేటి నటి శాంతకుమారి

తొలిఅడుగు డెస్క్ : తెలుగు చిత్ర పరిశ్రమ ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే నటి శాంతకుమారి అత్యంత పాత తరానికి, తొలి టాకీ చిత్రాల కాలానికి చెందిన సినీ నటి. తెలుగు సినిమా పరిశ్రమలో అలనాటి మేటి కథా నాయకులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం.జి. రామచంద్రన్, శివాజీ గణేశన్ లతో పలు చిత్రాలలో నటించారు. 250 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. ఎన్టీ రామారావు నిర్మించి, దర్శకత్వం వహించిన తల్లా పెళ్ళామా చిత్రంలో ఆమె అమ్మమ్మ పాత్ర పోషించారు. ఆమె పేరొందిన దర్శకుడు పి.పుల్లయ్య సతీమణి. 1936లో 'శశిరేఖా పరిణయం' సినిమాతో నటజీవితం ప్రారంభించి వందకు పైగా సినిమాల్లో నటించారు. శాంతకుమారి అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. సుబ్బమ్మ వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు లో మే 17, 1920 సంవత్సరంలో జన్మించారు. తండ్రి వెల్లాల శ్రీనివాసరావుకు కళలు అంటే ఎంతో ఇష్టం. అందుకనే కూతురైన సుబ్బమ్మను మద్రాసులో ఉన్న ప్రొ.పి. సాంబమూర్తి వద్దకు కర్ణాటక సంగీతం, వయొలిన్ నేర్చు కోవటానికి దరఖాస్తు చేయించారు. డి.కె.పట్టమ్మాళ్... సుబ్బమ్మకు సహాధ్యాయిని. పదమూడేళ్ళ వయసులోనే సుబ్బమ్మ కర్ణాటక సంగీతంలో ఉత్తీర్ణురాలయ్యింది. పదిహేనేళ్ల వయసులో వయొలిన్ లో ఉత్తీర్ణురాలైనారు. తరువాత గురువుతో కలసి దక్షిణ భారతదేశం అంతా ఎన్నో కచేరీలు చేశారు. పదహారేళ్ళ వయసులోనే విద్యోదయా స్కూలులో పిల్లలకు సంగీతం నేర్పించే వారు. పదహారేళ్ళ వయసులో ఆలిండియా రేడియో కళాకారిణి. ఆకాశవాణి కోసం సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వర రావుతో కలిసి పాడారు. సుబ్బమ్మ కచేరి చూసిన దర్శక – నిర్మాత పి.వి.దాసు (పినపాల వెంకట దాసు) మాయా బజార్/శశిరేఖ పరిణయం (1936) సినిమాలో శశిరేఖ పాత్రను ఇచ్చారు. కానీ సుబ్బమ్మ సినిమాలలో నటించటానికి ఆమె బామ్మ నిరాకరించడంతో, పి.వి.దాసు, అయన మేకప్ మన్ మంగయ్య ఒప్పించడానికి ఎంతో ప్రయత్నించారు. సుబ్బమ్మను శశిరేఖ వేషంలో చూసిన ఆమె బామ్మ చివరకు ఆమె సినిమాలో నటించడానికి ఒప్పుకొన్నారు. దాసు, సుబ్బమ్మ



కొంచెం పాతగా ఉందని పేరును శాంతకుమారిగా మార్చారు. శాంతకుమారిగా మారిన నట – గాయక సంచలనం తరువాత సినిమా సారంగధర (1937)లో చిత్రాంగి అనే దుష్టపాత్రను ఎంతో ఉత్సాహ భరితంగా పోషించారు. చిత్ర దర్శకుడైన పి.పుల్లయ్యను ఇష్టపడి పెళ్ళి చేసుకొన్నారు. పెళ్ళి చేసుకొన్న తరువాతకూడ ఆమె నట జీవితం సాఫీగా కొన సాగింది. శాంతకుమారి పి.పుల్లయ్య దంపతులకు రాధ, పద్మ అనే ఇద్దరు కుమార్తెలు కలిగారు. పుల్లయ్య, శాంతకుమారి 1979 లో ముత్తైదువా అనే ఏకైక చిత్రంలో భార్య మరియు భర్తగా నటించారు.శాంత కుమారి సినిమా జీవితం ప్రారంభ దశలో అన్నీ పురాణాలు ఇతివృత్తంగా ఉన్న సినిమాలలోనే నటించారు. యశోదగా కూడా నటించిన ఆమె కృష్ణుని ముద్దుచేస్తూ "చిరు చిరు నగవులు చిందే తండ్రి" అనే మధురమైన పాటను అద్భుతంగా పాడారు. శాంతకుమారికి మెదటి సాంఘిక చిత్రం ధర్మపత్ని. ఈ చిత్రంలో భానుమతి, శాంత కుమారి, రాళ్ల బండి కుటుంబరావు, పెద్దాపురం రాజు, బేబీ లక్ష్మి, ఆరణి సత్యనారాయణ మొదలైన వారు నటించారు. హను మంత రావు అనే నటుడు హీరో పాత్ర ధారి. అందులో అక్కినేని నాగేశ్వరరావు పలువురు విద్యార్థులతో కలిసి, విద్యార్థిగా నటించారు. అక్కినేనికి శాంతకుమారికీ మధ్య ఎంతో ఆత్మీయమైన అనుబంధం ఉండేది. అక్కినేనిని ఆమె అప్యాయంగా చిన్న తమ్ముడిని పిలిచినట్లు "అబ్బి" అనే వారు. మాయలోకం సినిమాలో అక్కినేనికి ప్రక్క కథానాయికగా నటించిన శాంతకుమారి, జయభేరి సినిమాలో వదినగా నటించారు, అర్ధాంగి సినిమాలోనైతే సవతి తల్లిగా నటించారు. ఎన్.టీ.ఆర్ కు కూడా తల్లా పెళ్ళామా సినిమాలో బామ్మగా నటించారు. తెలుగు సినీ పరిశ్రమలో అగ్రతారలైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, తమిళ సినీ ప్రముఖులు శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ తదితరులకు చాలా చిత్రాల్లో శాంతకుమారి తల్లిగా నటించారు. పద్మశ్రీ పిక్చర్స్, రాగిణీ పిక్చర్స్ పేరుతో సొంతంగా ఇరవైకి పైగా సినిమాలను నిర్మించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. తమ కుమార్తె పద్మ పేరు మీద పద్మశ్రీ పిక్చర్స్ పేరును వారి కొన్ని సినిమాలకు ఉపయోగించారు. జయభేరి (1959), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1960), మరియు ప్రేమించి చుడు (1965) వంటి చిత్రాలతో విజయం సాధించారు. శంకరు (1950), అర్ధంగి (1955), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), శాంతి నివాసం (1960), రాముడు భీముడు (1964) సహా తన భర్త నిర్మించిన చాలా సినిమాల్లో సంతకుమారి నటించారు. పద్మశ్రీ మరియు రాగిణి బ్యానర్‌లలో వారు 22 సినిమాలు చేశారు. ఆమె సుమారు 250 చిత్రాలలో నటించారు. కృష్ణ ప్రేమ, రేచుక్క, అర్ధంగి 'జయభేరి, ప్రేమనగర్' ఆమెకు పేరు తెచ్చిన సినిమాలు. సినిమాలలో నటించడం మానేసిన తరువాత ఆమె మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడే పాటలను వ్రాసి, స్వరపరిచే వారు. మాయాబజార్ లేదా శశిరేఖా పరిణయం (1936), సారంగధర (1937), రుక్మిణీ కల్యాణం (1937), భక్త జయదేవ (1938), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1939), ధర్మపత్ని (1941), పార్వతీ కల్యాణం (1941), కృష్ణప్రేమ (1943) (రాధ పాత్ర), మాయా లోకం (1945), గుణసుందరి కథ (1949) (గుణసుందరి దేవి దుష్ట బుద్ధిగల అక్కగా), షావుకారు (1950), ధర్మదేవత (1952) (కాత్యాయిని పాత్ర), అర్ధాంగి (1955), సారంగధర (1957), జయభేరి (1959) (అన్నపూర్ణ పాత్ర), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1960) (వకుళ పాత్ర), సిరి సంపదలు (1962), ప్రేమించి చూడు (1965), ప్రాణమిత్రులు (1967), బంగారు పిచ్చుక (1968), అక్కాచెల్లెలు (1970) (జడ్జి రామచంద్రరావు తల్లి), ప్రేమనగర్ (1971), కొడుకు కోడలు (1972), సోగ్గాడు (1975), అందరూ బాగుండాలి (1976) తదితర చిత్రాలలో నటించారు. 1999వ సంవత్సరానికి గాను ఆమె 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను అందుకున్నారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా సినీ కళాకారులకు ఇచ్చే 'కళా నీరాజన' పురస్కారాన్ని కూడా ఆమె పొందారు. తెలుగు వెండి తెర బామ్మ 86 సంవత్సరాల వయస్సులో, సుదీర్ఘ అనారోగ్యంతో జనవరి 17, 2006 న స్వగృహంలో మృతి చెందారు.

# సంపాదకీయం

దారిచూపని జువెనైల్ హెూమ్స్

గరికపచ్చ మైదానాల్లో సీతాకోకచిలుకల్లా విహరించాల్సిన చిన్నారులు.. శారీరక, మానసిక ఆరోగ్యానికి బాటలుపరిచే ఆటపాటలకు దూరమవుతున్నారు. కలుపుగోలుతనాన్ని పెంచుకోవాల్సిందిపోయి ఒంటరితనంతో మగ్గిపోతున్నారు. ఈక్రమంలో కట్టుతప్పి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పేదరికం, విద్యావకాశాల లేమి తదితరాలతో తెలిసీతెలియనితనంతో నేరాలబాట పడుతున్న పిల్లల సంఖ్య పెరిగిపోతోంది. పిల్లలైనప్పటికీ హేయమైన నేరాలకు పాల్పడినప్పుడు తగిన శిక్ష విధించాలని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.ఈ నేపథ్యంలో 16 18 ఏళ్లలోపు నిందితులు మైనర్లయినా మేజర్లుగానే పరిగణించాలని 2015 జువెనైల్ జస్టిస్ చట్టంలో ప్రతిపాదించారు. నేరాల స్వభావం, మైనర్లను మేజర్లుగానే భావించాలా లేదా అన్నది జువెనైల్ జస్టిస్‌బోర్డు నిర్ణయిస్తుంది.మన దేశంలో 1850 నుంచి బాలల కోసం నిర్దేశించిన చట్టాలు అమలులో ఉన్నాయి. నేరం జరిగే నాటికి నిందితుడికి 18 ఏళ్లలోపు వయసు ఉంటే జువెనైల్ చట్టం ప్రకారం మూడేళ్లకు మించి శిక్షవిధించే అవకాశంలేదు. దేశ వ్యాప్తంగా 18 ఏళ్లలోపు బాలలు సుమారు 47 కోట్ల మంది ఉన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్‌సిఆర్‌బి) లెక్కల ప్రకారం 2020లో 35,352 మంది బాలలను వివిధ నేరాల కింద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 981 మందిపై హత్యాభియోగాలు నమోదయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం, అసాంఘిక కార్యకలాపాలు, ఇతర నేరాల కింద మైనర్లపై దాదాపు 400 కేసులు దాఖలయ్యాయి. 1,668 పోక్సో కేసుల్లో 1,885 మంది మైనర్లు నిందితులుగా నమోదయ్యారు. అత్యాచారం కేసుల్లో 1,383 మంది, మహిళల గౌరవానికి భంగకరమైన చర్యల కింద 1,154 మంది బాలలపై అభియోగాలు నమోదయ్యాయి. హత్యలు, అత్యాచారాలు, మహిళల గౌరవానికి భంగం కలిగించడం వంటి నేరాలకు సంబంధించి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్, తెలంగాణ, హర్యానా, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో బాలలపై అధికంగా కేసులు నమోదయ్యాయి. నేరారోపణ ఎదుర్కొంటున్న ప్రతి బాలుడు 'బాలనేరస్థుల పరిరక్షణ చట్టం' ప్రకారం జువెనైల్ జస్టిస్ బోర్డు(జెజె) ముందు విచారణ ఎదుర్కోవలసి ఉంటుంది. నేరం చేసిన తేదీ నాటి వయసు ప్రామాణికం అవుతుంది. అరెస్టు చేసిన రోజునుంచి తుది తీర్పు వరకు జెజె బోర్డు విచారిస్తుంది. ఈ బోర్డులో మొదటి శ్రేణి జ్యుడిషియల్ న్యాయాధికారి, రాష్ట్ర ప్రభుత్వం నియమింపబడిన ఇద్దరు సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉంటారు. ఈ సభ్యుల్లో ఒకరు మహిళ, మరొకరు చైల్డ్‌సైకాలజిస్ట్ ఉంటారు. విచారణ, తీర్పు, బెయిలుపై విడుదలయ్యే వరకూ బాలుడు ప్రభుత్వ సంక్షేమ అధికారుల పర్యవేక్షణలోని అబ్జర్వేషన్ హెూమ్స్ లో ఉంచుతారు. నేరం రుజువైతే నిందితుడిని కారాగార శిక్ష బదులుగా జెజె బోర్డు సభ్యులు మందలించి విడుదల చేయడం లేదా మూడేళ్లపాటు సంస్కరణ గృహం(జువెనైల్ హెూం)లో ఉంచుతారు. ఈ హెూంలో చేరిన పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకొంటారు. వృత్తి విద్య, కౌన్సిలింగ్ వంటివి చేపడుతారు. కానీ, జువెనైల్ హెూంలు జైళ్ల వాతావరణాన్ని తలపిస్తుండటంతో పిల్లలు ఇబ్బందిపడుతున్నారు. ఇరుకు గదుల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, చదువు, ఆటపాటలు, ఆహారం విషయంలో సిబ్బంది శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలున్నాయి. అందుకే పిల్లలు జువెనైల్ హెూం నుంచి తప్పించుకుపోతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. సిబ్బంది నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే వరుస సంఘటనలు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూడు నెలల్లో ముగియాల్సిన నేర విచారణ నెలల తరబడి కొనసాగుతుండటం, బెయిల్ వచ్చినా జామీనుఇచ్చేవారు లేకపోవడం తదితర కారణాలతో చాలా మంది పిల్లలు నెలల తరబడి హెూమ్స్‌లో మగ్గుతున్నారు. బయటకు వెళ్లాలన్న తీవ్రమైన కోరికతో హెూమ్స్‌లో ఉండలేక బాలురు అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికితోడు సిబ్బంది నిఘా వైఫల్యం కూడా తోడవుతోంది. హత్య, అత్యాచారం, దోపిడీ వంటి నేరాలకు పాల్పడుతున్న బాలల సంఖ్య పెరిగిపోతున్న దృష్ట్యా జెజె చట్టానికి సవరణలు తేవాలని సర్వోన్నత న్యాయస్థానం 2011లోనే అటార్నీ జనరల్‌ను కోరింది. నేరస్థుడిది పిన్నవయసు కాబట్టి తాను చేసిన పని ఎక్కడికి దారితీస్తుందో తెలియదనుకోవాలా, మనసు ఎదగలేదు కనుక అతడు చేసింది నేరం కాదని నిర్ధారించవచ్చునా, బాలనేరస్థుడి దృష్టిలో హతుడి ప్రాణాలకు విలువ లేదా అని ఓ హత్యకేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 2012 డిసెంబరులో ఢిల్లీలో నిర్భయ అత్యాచార ఘటన జరిగాక జెజె చట్టాన్ని సవరించాలనే డిమాండ్లు ఎక్కువయ్యాయి. హత్యలు, అత్యాచారాల వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే 1618 ఏళ్ల బాలలను పెద్దవారితో సమానంగా పరిగణించి శిక్షించాలన్న వాదన గట్టిగా వినిపించింది. భారతీయ బాల న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషించాల్సిన జువెనైల్ కేంద్రాలు గాడి తప్పుతున్నాయి. దేశవ్యాప్తంగా 817 జువెనైల్ హెూమ్‌సు ఉండగా, తెలంగాణలో తొమ్మిదున్నాయి. వీటిలో చాలా వరకు బాల ఖైదీలతో కిక్కిరిసి వున్నాయి. జాతీయ నేరగణాంక సంస్థ లెక్కల ప్రకారం 2021లో దేశవ్యాప్తంగా 31,000 మంది బాలనేరస్తులుగా నమోదయ్యారు. వీరి సంఖ్య ఏటా 5% పెరుగుతున్నది. బాలనేరస్థులకు కనీస రక్షణ, భద్రతను జువెనైల్ హెూమ్‌సులో కల్పించాలి. కానీ అధిక సంఖ్యలో ఉండటంతో పిల్లవాడికి వ్యక్తిగతమైన సంరక్షణ, శిక్షణ, పోషణ సాధ్యపడటం లేదు. పారిశుద్ధ్య సౌకర్యాలు, మానసిక ఉల్లాసంకోసం వినోదం, నాణ్యమైన విద్యా వనరులు కరువయ్యాయి. కొన్నిచోట్ల స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్ వంటివి లేవు. పిల్లల బాగోగులు చూసుకొని సంస్కరించాల్సిన సిబ్బందే వారిని మానసికంగా, శారీరకంగా వేధించిన సంఘటనలు అనేకం బయట పడుతున్నాయి. దీంతో చాలా మంది పిల్లలు ఇక్కడినుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారు. గతంలో హైదరాబాద్‌లోని జువెనైల్ హెూం నుంచి పారిపోయిన ఘటనలు ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. ప్రతి జువెనైల్ హెూం చట్టం నిర్దేశించిన ప్రమాణాలు, మార్గదర్శకాలకు కట్టుబడి పనిచేసేలా స్వతంత్ర సంస్థలతో నిరంతరం తనిఖీలు చేయించాలి. స్వచ్ఛంద, పౌర సమాజ సంస్థల భాగస్వామ్యంతో బాలల సంస్కరణ కేంద్రాలకు అవసరమైన వనరులను అందించాలి. మెరుగైన వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్పించి, వారికి అవసరమైన నైపుణ్యాలను అందించి మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇవి పనిచేయాలి.

# కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు

తొలిఅడుగు డెస్క్ : భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సి స్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవ శాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలం దించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్‌లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్‌ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్‌కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు...నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్‌కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళా శాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూ నిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవ హర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్‌గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూని యన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో శాసనసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపో వడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వంలోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగా ల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహ రించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 21 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు. తద్వారా దేశంలో ఒక రాష్ట్రానికి అత్యధిక కాలం పాటు ముఖ్య మంత్రిగా కొనసాగిన రికార్డును కూడా జ్యోతి బసు నెల కొల్పారు. సి.పి.ఐ (ఎం) పోలిట్ బ్యూరో నిర్ణయం వల్ల 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని వదులు కున్నారు. 2000లో ముఖ్య మంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతి బసు జనవరి 17, 2010న 96 సంవత్సరాల వయస్సులో మరణించారు.

# సినీపరిశ్రమ ప్రజ్ఞాశాలి ఎల్‌వి ప్రసాద్

తొలిఅడుగు డెస్క్ : భారతీయ సినిమాకి నడకలు నేర్పిన సినీపరిశ్రమ ప్రజ్ఞాశాలి, తెలుగు సినిమాకు క్లాసిక్ అనదగ్గ సినిమాలు అందించిన దర్శకుడు ఆయన. సినీనిర్మాతగా, దర్శకుడుగా, నటుడుగా సినీ నిఘంటువులో తనకంటూ కొన్ని పేజిలు సృష్టించుకున్న ఉద్దండుడు. మొట్టమొదటి హిందీ టాకీ చిత్రం 'ఆలం అరా'తో పాటు తమిళ 'కాళిదాస్', తెలుగులో 'భక్త ప్రహ్లాద' వంటి మూడు భాషల్లో తెరకెక్కిన తొలి టాకీ సినిమాల్లో నటించిన ఘనత ఎల్ .వి ప్రసాద్ సొంతం. దర్శకుడిగా 1949లో వచ్చిన 'మన దేశం' సినిమాతో ఎన్టీఆర్‌ను, ఆయ నతో పాటు షావుకారు జానకి, సావిత్రి లాంటి గొప్ప నటులను వెండి తెరకు పరిచయం చేసిన ఘనత వహించిన గొప్ప వ్యక్తి ఆయన. ఇంతకీ ఆయన ఎవరో తెలుసా!? భారతీయ సినీ రంగానికి ఎనలేని సేవలందించి నందుకు గాను దాదా సాహేబ్ ఫాల్కే అవార్డును అందు కున్న ఎల్.వి.ప్రసాద్.ఎల్.వి.ప్రసాద్ గా ప్రసిద్ధి చెందిన అక్కినేని లక్ష్మీవరప్రసాద రావు తెలుగు సినీనిర్మాత, దర్శకుడు, నటుడు. ఎల్.వి. ప్రసాద్ చలన చిత్రరంగానికి ఎనలేని సేవ చేశారు. హిందీ, తమిళ, తెలుగు భాషలలో తొలి టాకీ చిత్రాలయిన ఆలం ఆరా, కాళిదాస్ మరియూ భక్త ప్రహ్లాద మూడింటిలోనూ ఆయన నటించారు. తెలుగు వారిలో ఆయన ఒక్కరే ఈ ఘనత సాధిం చారు. హిందీ, తమిళ, తెలుగు, కన్నడ వంటి పలు భారతీయ భాషలలో 50 చిత్రాల వరకు ఆయన దర్శకత్వం వహించటం గానీ, నిర్మించటంగానీ, నటించటం గానీ చేసారు. ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో పల్నాటి యుద్ధం',' ద్రోహి','సంసారం', 'మిస్సమ్మ', 'అప్పు చేసి పప్పు కూడు' తదితర ఆణి ముత్యాల లాంటి సినిమాలు అందించారు.ఆయన జనవరి 17,1908 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరు తాలూకాలోని సోమవరప్పాడు గ్రామంలో అక్కినేని శ్రీరాములు, బసవమ్మ దంపతుల రెండవ సంతానముగా జన్మించారు. రైతు కుటుంబంలో పుట్టిన ప్రసాద్ గారా బంగా పెరిగారు. చురుకైన వారే అయినా చదువులో ఎప్పుడూ శ్రద్ధ చూపలేదు. ఉరూరా తిరిగే నాటకా ల కంపెనీలు, డాన్సు ట్రూపుల డప్పుల చప్పుల్లు ప్రసాద్ ను ఆకర్షించేవి. పాత అరిగి పోయిన సినిమా రీళ్ళను ప్రదర్శించే గుడా రపు ప్రదర్శన శాలల్లో ప్రసాద్ తర చూ వాటిని ఆసక్తిగా చూసేవారు. స్థానిక నాటకాల్లో తరచుగా చిన్న చిన్న వేషాలు వేసేవాతు. ఇదే ఆసక్తి పెద్దయ్యాక కదిలే బొమ్మలు, నటన పై ఆసక్తిని పెంచి సినిమా రంగంలో ప్రవేశించ డానికి పునాదులు వేసింది. 1908 జనవరి 17న జన్మించిన ఎల్.వి.ప్రసాద్ వివాహం సౌందర్య మనోహరమ్మతో జరిగింది. ఒకరోజు ఆయన సినిమాల్లో నటించాలనే కోరికతో జేబులో 100రూ.లతో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి ముంబయికి వెళ్లిన ఆయనకు ఎంతో కష్టపడగా చివరికి "ఆలం అరా" చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ చిత్రందేశంలోనే తొలి టాకీ సినిమా. అందులో ఎల్.వి. ప్రసాద్ ఓ పాత్ర చేశారు. ఈ చిత్రంలో నటించినందుకు గాను ఎల్.వి.ప్రసాద్‌కు నెలకు 30 రూపాయలను అంద జేశారు. ముంబై వీనస్ ఫిల్మ్ కంపెనీలో చిన్నచిన్న పనులు చేసే సహాయ కుడుగా జీవితాన్ని ప్రారంభించిన ప్రసాద్, శబ్ద చిత్రం "స్టార్ ఆఫ్ ది ఈస్ట్"లో చిన్న పాత్ర పోషించారు. ఆ తర్వాత హెచ్.ఎం.రెడ్డి దర్శ కత్వంలో రూపుదిద్దుకున్న తమిళ చిత్రం కాళిదాస, తెలుగు చిత్రం భక్త ప్రహ్లాదలో ఆయన నటించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగిన ఎల్.వి.ప్రసాద్ 1950లో విడుదలైన విజయ పిక్చర్స్ వారి "షావుకారు" సినిమాకు "దర్శకత్వం" వహించి పేరు తెచ్చుకున్నారు. ఎన్టీ రామా రావు, జానకి నటిచిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రసాద్ ప్రొడక్షన్‌ను నెలకొల్పిన ఎల్.వి. ప్రసాద్ హిందీలో మిలన్, ఖిలోనా, ససురాల్, ఏక్ దూజే కె లియే వంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించి ఎంతో పాపులారిటీ సంపాదించారు. 1931లో ఆలం ఆరా – మొదటి హిందీ టాకీ సినిమా, 1931లో కాళిదాస్ – మొదటి తమిళ టాకీ సినిమా, 1931లో భక్తప్రహ్లాద – మొదటి తెలుగు టాకీ సినిమా, 1933 లో సీతా స్వయంవర్ (హిందీ), 1940లో బోండాం పెళ్ళి (తెలుగు), 1940లో చదువుకున్న భార్య, 1982లో రాజా పార్వాయి (తమిళం), చిత్రాలలో ఆయన నటించారు.

మిస్సమ్మ (1955), గృహ ప్రవేశం (1947), పల్నాటి యుద్ధం (1947), ద్రోహి (1948), మన దేశం (1949), సంసారం (1950), షావు కారు (1950) చిత్రాలకు దర్శకత్వం వహించారు. జూన్ 22 1994లో ఈ లోకాన్ని వీడి వెళ్లినా, తన చిత్రాలతో ప్రేక్షకుల మదిలో కొలువై ఉన్నారు. వరల్డ్‌లోనే బెస్ట్ ఐ హాస్పిటల్‌గా ఎంతో పేరు తెచ్చుకున్న ఆయన నెలకొల్పిన 'ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్' దేశంలోనే అత్యున్నత నేత్ర చికిత్సాలయంగా పేరొందింది. ఆయన వారసులు దేశంలోనే అతి పెద్ద ఐమాక్స్ థియేటర్‌ను భాగ్య నగరంలో నిలిపారు. ఎల్వీ ప్రసాదు స్మారకార్థం భారత తపాలా శాఖ 2006 సెప్టెంబరు 5న ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేసింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ప్రపంచంలోనే 3వ అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌గా భారత్..

తొలిఅడుగు, ఢిల్లీ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, స్టార్టప్ ఇండియా, రాష్ట్ర-స్థాయి విధానాలు, అలాగే పెరుగుతున్న ప్రతిభ, డిజిటల్ కనెక్టివిటీ వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో మౌలిక సదుపాయాలు బలమైన మద్దతు పలుకుతున్నాయి. భారతీయ స్టార్టప్‌లు దేశీయ సవాళ్లను పరిష్కరించడమే కాకుండా ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తున్నాయి. సరిగ్గా తొమ్మిదేళ్ల క్రితం భారత ప్రభుత్వం ప్రారంభించిన "స్టార్టప్ ఇండియా" దేశాన్ని 3వ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా తీర్చిదిద్దింది. వ్యాపార, పారిశ్రామిక రంగాలతో పాటు వివిధ రంగాల్లో సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకొచ్చే యువతను ప్రోత్సహించడం కోసం ఏర్పడిన స్టార్టప్ ఇండియా 2025 జనవరి 16 నాటికి తొమ్మిదేళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుని 10వ ఏటలోకి అడుగు పెడుతోంది. ఈ సందర్భంగా జనవరి 16ను కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్టార్టప్ డేగా పేర్కొంటూ.. తొమ్మిదేళ్ల ప్రయాణంలో అధిగమించిన మైలురాళ్లు, సాధించిన విజయాలను వెల్లడించింది. భారత ప్రభుత్వం "స్టార్టప్ ఇండియా" పేరుతో సరికొత్త ఆలోచనలతో వచ్చే యువతకు ఆర్థిక వనరులు కల్పించడం, వివిధ శాఖల నుంచి అనుమతులు కల్పించడంలో సహకరిస్తూ ప్రోత్సహిస్తూ వచ్చింది. దీనికి తోడు ప్రపంచంలోనే




అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో ఇంజనీరింగ్, సైన్స్ రంగాల్లో చదువుకున్న యువత కూడా పెద్ద సంఖ్యలో ఉండడం కలిసొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానం కల్గిన మానవ వనరులే భారతదేశానికి ఒక ఆస్తిలా మారాయి. వీటన్నింటికీ మించి ప్రపంచంలోని ఏ ఇతర దేశంతో పోల్చినా సరే ఇక్కడ తక్కువ ఖర్చుతో కంపెనీలను ఏర్పాటు చేయడం, తక్కువ ఖర్చుతోనే మానవ వనరులను పొందగల్గడం భారత్‌లోనే సాధ్యపడుతోంది. ఇవన్నీ ప్రస్తుతం భారత్‌ను స్టార్టప్ ఎకోసిస్టమ్‌లలో 2-3 స్థానాల్లో నిలబెడుతోంది.

# ఆయన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు..



తొలిఅడుగు డెస్క్: వారానికి 90 గంటల పని వివాదం ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఇది ఎవరో అనామకులు అంటే ఎవ్వరూ పట్టించుకునేవారు కాదు. కానీ లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్అండ్ టీ) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ (ఎస్ఎన్ఎస్) చేశారంటూ వార్తలు రావడంతో అందరూ అవాక్కయ్యారు. ఈ వ్యాఖ్యలను పలువురు విమర్శించారు. ఈ వివాదం రోజురోజుకూ ముదురుపోతుండడంతో ఆ కంపెనీ హెచ్ఆర్ అధిపతి సోనికా మురళీధరన్ స్పందించారు. ఈ మేరకు ఓ వివరణాత్మక పోస్టు పెట్టారు. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, ఆ మాటల వెనుక ఉద్దేశం ఉద్యోగుల శ్రేయస్సు మాత్రమేనని ఆమె చెప్పుకొచ్చారు.

సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను ఆ సందర్భం నుంచి బయటకు తీసి, తప్పుగా అన్వయించారని సోనికా అభిప్రాయపడ్డారు. కంపెనీలో జరిగిన అంతర్గత చర్చల్లో ఆయన ఎన్నడూ 90 గంటల పనివిధానాన్ని తప్పనిసరి చేయాలని కోరడం గానీ, సూచించడం గానీ చేయలేదన్నారు. ఆయన మాటల వెనుక ఉద్దేశం పని సమయాన్ని పెంచడం కాదని, నిజమైన ఉద్దేశాన్ని పక్కన పెట్టి, సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారన్నారు. ఆ సంస్థతో తనకు ఐదు సంవత్సరాల అనుబంధం ఉందని సోనిక తెలిపారు. ఉద్యోగులకు మద్దతు ఇవ్వడంలో సుబ్రహ్మణ్యన్ ఎల్లప్పుడూ ముందు ఉంటారన్నారు. ఉద్యోగులను తన కుటుంబంలా ఆయన భావిస్తారని, ఐక్యతా భావాన్ని పెంచేలా వ్యవహరిస్తారన్నారు. ఆయన ప్రకటన వెనుక ఉన్న సందర్భం, ఉద్దేశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ప్రజలను కోరారు. కాగా.. ఎల్ అండ్ టీ హెచ్ ఆర్ అధిపతి సోనికా పెట్టిన పోస్టుపై కొందరు నెటిజన్లు స్పందించారు. వారిలో కొందరు వ్యంగ్యంగా పోస్టులు పెట్టారు. కుటుంబంతోనే సమయం గడపలేకపోయిన వ్యక్తి.. కార్పొరేట్ కుటుంబంలో ఇతరులతో ఎలా ప్రవర్తిస్తారని ప్రశ్నించారు. వివాదం ముదరకుండా ఉండేందుకు సోనికా రంగంలోకి దిగారని మరికొందరు అన్నారు.

# పసిడి ప్రియులకు అలర్ట్..



తొలిఅడుగు డెస్క్ : భారతీయులు పసిడి ప్రియులు. మన దేశంలోని మహిళలకు బంగారం అంటే ఎంత ఆసక్తి ఉంటుందో చెప్పక్కర్లేదు. కానీ కొన్నాళ్లుగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. తగ్గేదే లే అంటూ పరుగులు పెడుతున్నాయి. పుత్తడి ధరలు రెక్కలొచ్చి ఆకాశానికి చేరుతున్నాయి. ఇక సామాన్యులకు బంగారం ధరలు మాత్రం చుక్కలు చూపిస్తున్నాయి. పండగలకు, శుభకార్యాలకు పసిడి కొనడం ఒక కలగానే మారిపోతుంది. నిన్నటి వరకు బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. మరీ ఈరోజు దేశీయ మార్కెట్ తోపాటు హైదారాబాద్, విజయవాడ మార్కెట్లలో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా.. నిన్న (జనవరి 15న) పసిడి ధరలు స్వల్పంగా తగ్గిన సంగతి తెలిసిందే. ఈరోజు సైతం పసిడి ధరలలో ఎలాంటి మార్పులు లేవు. కేవలం రూ.10 పెరిగింది. దీంతో ఈరోజు ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,080 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.73,410 వద్ద కొనసాగుతుంది. దేశీయ మార్కెట్లో ఒక గ్రాము బంగారం ధర రూ.7,341గా ఉంది. అంటే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,080 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.73,410 వద్ద కొనసాగుతుంది. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. దేశీయ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,023 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.73,560 వద్ద కొనసాగుతుంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,023 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.73,560 వద్ద కొనసాగుతుంది. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,080 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.73,410 వద్ద కొనసాగుతుంది.బెంగుళూరులో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,080 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.73,410 వద్ద కొనసాగుతుంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 80,080 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.73,410 వద్ద కొనసాగుతుంది.

# మలేషియా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పతనం..

తొలిఅడుగు డెస్క్ దేశంలో నూనెగింజల పంటలు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నప్పటికీ డిమాండ్‌కు తగ్గట్టుగానే వంటనూనెలను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఇటీవలి కాలంలో గ్లోబల్ మార్కెట్‌లో పామాయిల్ ధరలు పెరుగుతున్నాయి. దీని కారణంగా ఇతర నూనెలు సోయాబీన్, పొద్దుతిరుగుడు దిగుమతి 13 శాతం పెరిగింది. మరోవైపు మలేషియా స్టాక్ ఎక్స్ఛేంజ్ పతనం వంటనూనెలపై పడుతోంది. మలేషియా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పతనం కారణంగా, దేశీయ చమురు-నూనె గింజలపై తీవ్ర ప్రభావం పడింది. దేశంలోని చమురులో ఆవాలు-నూనె గింజలు, వేరుశెనగ నూనె, సోయాబీన్ నూనె, ముడి పామాయిల్, పత్తి గింజల నూనె ధరలు పెరిగాయి. నూనెగింజల మార్కెట్‌లో నష్టాలు చవిచూశాయి. అయితే ఇవాళ కాస్త నూనె గింజల ధరలు మెరుగుపడుతుండగా, వేరుశనగ నూనె గింజలు, సోయాబీన్ నూనె గింజల ధరలు మునుపటి స్థాయిలోనే ఉన్నాయి. అయితే దేశీయంగా ఎడిబుల్ ఆయిల్స్ ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఆవాల బంపర్ ఉత్పత్తి జరుగుతున్న తరుణంలో ఇదీ పరిస్థితి. ఇప్పటికీ ఆవాల నూనె కిలోకు పది రూపాయలు పెరిగింది. ఈ విధంగా వేరుశెనగ నూనె ధరలు రూ.15 నుంచి 20 పెరగ్గా, శుద్ధి చేసిన సోయాబీన్ ధరలు కూడా రూ.10 నుంచి 15 వరకు పెరిగాయి. విదేశీ నూనెలు కూడా పెరిగాయి. ప్రభుత్వ నియంత్రణ కొరవడడంతో వంటనూనెల ధరలు స్పెక్యులేటర్లపైనే ఆధారపడి ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే నూనెల ధరలు కూడా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో వేరుశనగ, పత్తి గింజల ధరల్లో మెరుగుదల కనిపించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అన్ని రాష్ట్రాల్లోనూ ఈ నూనె గింజల ధరల్లో క్వింటాల్‌కు రూ.15-20 మెరుగుపడడం, ఈ నూనె గింజల ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గడం, వేరుశనగ నూనె, పత్తి గింజల తగ్గుదలకు ప్రధాన కారణం. నూనె. సోయాబీన్ డీగమ్ ఆయిల్ దిగుమతికి కిలోకు రూ.102 వస్తుందని మార్కెట్ వర్గాలు తెలిపారు. కానీ డబ్బు సమస్య కారణంగా దిగుమతిదారులు ఈ నూనెను ఓడరేవుల్లో కిలో రూ.97 ధరకు విక్రయిస్తున్నారు. ఈ తక్కువ ధరకు విక్రయించడం వల్ల సోయాబీన్ నూనె ధరలు తగ్గుతున్నాయి. మలేషియా ఎక్స్ఛేంజ్ పతనం కాకుండా, అధిక ధరలకు కొనుగోలు చేయకపోవడంతో సీపీఓ, పామోలిన్ ఆయిల్



ధరలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఈ నూనెల ధరలు మాత్రమే ఎక్కువగా ఉన్నాయని, వాస్తవానికి కొనుగోలుదారుల కొరత చాలా ఎక్కువగా ఉందంటున్నారు మార్కెట్ వర్గాలు.





## యూరిక్ యాసిడ్ స్థాయిలను ఎలా తగ్గించాలి ?

తొలిఅడుగు, ఆరోగ్యం : యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి కొన్ని జ్యూస్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఉదయాన్నే నిమ్మరసం, వాము (అజ్వైన్) వాటర్, గూస్బెర్రీ జ్యూస్, తులసి టీ, పసుపు టీ, అల్లం టీ, దోసకాయ రసం వంటివి శరీరంలో టాక్సిన్లు తొలగించడంతో పాటు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ జ్యూస్‌లు జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, శరీరాన్ని శుద్ధి చేస్తాయి.




యూరిక్ యాసిడ్ స్థాయిలను ఎలా తగ్గించాలి ? మన ఆరోగ్యం కోసం కొన్ని ఇంట్లో చేసే జ్యూస్ లు తీసుకోవడం చాలా ముఖ్యం. ఉదయాన్నే ఈ జ్యూస్ లను తాగడం వల్ల శరీరంలో ఉన్న యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే ఈ జ్యూస్ ఏంటి ఇవి యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో ఎలా సహాయపడుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. నిమ్మరసం

ఉదయాన్నే ఒక గ్లాసు నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించవచ్చు. నిమ్మరసం విటమిన్ %జ%తో నిండి ఉంటుంది. ఇది శరీరంలో టాక్సిన్లు తొలగించడంలో సహాయపడుతుంది. వాము (అజ్వైన్) వాటర్ యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థ సమర్ధంగా పనిచేస్తుంది. అందువల్ల శరీరంలో టాక్సిన్లు తొలగిపోతాయి, యూరిక్ యాసిడ్ స్థాయిలు కూడా తగ్గుతాయి. వాము లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలోని వాపులను తగ్గించి ఆపై యూరిక్ యాసిడ్ స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఈ వాటర్ శరీరాన్ని శుద్ధి చేయడమే కాకుండా.. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. అలాగే మెటాబాలిజాన్ని వేగవంతం చేస్తుంది. తద్వారా శరీరంలో టాక్సిన్లు త్వరగా బయటకు పోతాయి. గూస్బెర్రీ జ్యూస్ కూడా యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది విటమిన్ జతో నిండి ఉంటుంది. దీంతో శరీరంలో ఉన్న టాక్సిన్లు తొలగిపోతాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల మీ స్కిన్ కూడా ఆరోగ్యంగా మారుతుంది. తులసి టీ యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది శరీరంలోని ఇన్ఫ్లమేటరీ సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే తులసి టీ తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. పసుపు టీ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలతో కూడుకున్నది. ఇది శరీరంలోని యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపు టీ తాగడం ద్వారా మీరు ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. అల్లం టీ కూడా యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. అల్లం లో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో ఉండే ఇన్ఫ్లమేటరీ లక్షణాలను తగ్గిస్తాయి. దీని వల్ల మీరు ఆరోగ్యంగా ఉండవచ్చు.

## ఈ డ్రింక్స్ పరగడుపున తాగి చూడండి

తొలిఅడుగు, ఆరోగ్యం : చలికాలం వచ్చిందంటే ఒంట్లో యూరిక్ యాసిడ్ నిల్వలు పెరిగిపోతాయ్. దీంతో రకరకాల ఆరోగ్య సమస్యలు చుట్టు ముడతాయి. ఈ సమస్యను నేచురల్ గా వదిలించుకోవాలంటే కొన్ని చక్కని చిట్కాలు చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా వంట గదిలో దొరికే పదార్థాలతో చేసిన పానియాలు పరగడుపున తాగితే కొన్ని రోజుల్లో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్ సమస్య చాలా మందిని వేధిస్తుంది. రక్తంలో ఇది



పెరిగితే వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇటీవల కాలంలో ఈ సమస్య చాలా మందిలో రోజురోజుకు పెరుగుతోంది. ఫలితంగా కీళ్లలో నొప్పి కనిపిస్తుంది. అందుకే యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంచుకోవడం అవసరం. దీన్ని నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా కొన్ని రకాల పదార్థాలతో చేసిన హెల్తీ డ్రింక్స్ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకుంటే ఈ సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తుంది. యాసిడ్ ఏర్పడకుండా చేస్తుంది. ఇందులోని నీరు యూరిక్ యాసిడ్‌ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. గూస్బెర్రీ రసం కూడా తాగవచ్చు. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్‌ను నియంత్రిస్తుంది. తులసి ఆకులను నీటిలో బాగా మరిగించి టీలా తాగవచ్చు. తులసి ఆకులు శరీరంలోని అదనపు యూరిక్ యాసిడ్‌ను తొలగించడంలో సహాయపడతాయి. అలాగే పచ్చి అల్లం ముక్కలను నీటిలో బాగా మరిగించి, వడగట్టి తాగడం వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను నియంత్రిస్తుంది. ఇది సహజంగా యూరిక్ యాసిడ్‌ను నియంత్రిస్తుంది. రాత్రి పడుకునేటప్పుడు ఒక గ్లాసు నీళ్లలో కొన్ని మెంతి గింజలను వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే లేచి ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయిలే కాకుండా యూరిక్ యాసిడ్ కూడా తగ్గుతుంది. లేదంటే ఒక కప్పు నీటిలో బార్లీ వేసి ఐదు నిమిషాలు మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని నియంత్రిస్తుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే చక్కని ఫలితాలు పొందొచ్చు.

## యాలకులతో గుండె ఆరోగ్యం పదిలమే!

తొలిఅడుగు, ఆరోగ్యం : వంటకాలకు కమ్మటి సువాసనతోపాటు ఆహారానికి మంచి రుచిని ఇచ్చే యాలకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే వీటిని ఎల్లప్పుడూ పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. ముఖ్యంగా యాలకులు తీసుకోవడం వల్ల గుండెతోపాటు శరీరంలో వివిధ సమస్యలు ఇట్టే మాయమవుతాయి.యాలకులు వంటకాలకు మంచి సువాసనతో పాటు రుచిని కూడా రెట్టింపు చేస్తాయి. అందుకే యాలకులను మసాలా దినుసుల రారాణిగా పిలుస్తారు. దీని ఔషధ గుణాల కారణంగా సాంప్రదాయ వైద్యంతోపాటు వివిధ రకాల వంటకాలలో యాలకులను విరివిగా ఉపయోగిస్తుంటాం.యాలకులు అల్లం కుటుంబానికి చెందిన ఎలిటేరియా, అమోమమ్ మొక్కల విత్తనాల నుంచి లభిస్తుంది. ఇందులోని మరో ప్రత్యేకత ఏంటంటే.. దీన్ని తీపి వంటకాల్లోనే కాకుండా రుచి కోసం పలు కూరల్లోనూ ఉపయోగిస్తారు. టీ, కాఫీ వంటి పానీయాలలో కూడా విస్తృతంగా ఉపయోగిస్తుంటాం.



ఇందులో అనేక ఔషధ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇది జీర్ణక్రియ నుంచి శ్వాసను ఫ్రెష్ చేయడం వరకు అన్నింటికీ సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అందుకే ఆయుర్వేద నిపుణులు దీనిని పోషకాహారానికి పవర్‌హౌస్ అంటారు. ఇందులో జింక్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి వంటి ముఖ్యమైన ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. వికారం, వాంతులు, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల చికిత్సలో యాలకులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అలాగే ఇది ఎసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే మితంగా తీసుకోవడం మంచిది. యాలకులు యాంటీమైక్రోబయాల్ లక్షణాలను కలిగి ఉంటాయి.

## గులాబీలతో రెట్టింపు సౌందర్యం..!


తొలిఅడుగు, ఆరోగ్యం : ఇలా చేస్తే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. ఆరోగ్యాన్ని, చర్మ సౌందర్యాన్ని కాపాడడంలో కూడా గులాబీలు అద్భుత ప్రయోజనాలు కలిగి ఉంది. ముఖ్యంగా నాటు గులాబీలు సౌందర్య సాధనాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. గులాబీ రేకుల్లోని గుణాలు శరీరంలోని వ్యర్థపదార్థాలను తొలగిస్తుంది. గులాబీ రేకుల ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెరిసే చర్మం కోసం చాలా మంది గులాబీ రేకులను ఉపయోగిస్తారు. అయితే దీన్ని జుట్టుకు కూడా ఉపయోగించవచ్చని మీకు తెలుసా..? గులాబీలు ఆరోగ్యంతో పాటు అందానికి, ఆకర్షణీయమైన, బలమైన జుట్టు కోసం కూడా గులాబీ రేకులు ఉపయోగించవచ్చు. గులాబీ రేకులు శరీరం నుండి మలినాలను క్లియర్ చేయడంతో పాటు జీవక్రియను మెరుగుపరిచే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఈ గులాబీలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. రోజు కొన్ని తాజా గులాబీ రేకులను తినడం వల్ల ఇంద్రియాలను సంతృప్తిపరుస్తాయి. ఫలితంగా సహజమైన మార్గంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గులాబీ పూలు కేవలం అందానికి, అలంకరణకు మాత్రమే కాదు.. పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాల నిధి. గులాబీ పూ రేకులలో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. గులాబీలో అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో ఐరన్, విటమిన్ సి, ఎ, సోడియం, కాల్షియం, ఐరన్, ఫైబర్ వంటి పోషకాలు లభిస్తాయి. స్కాల్ప్‌లో దురద, మంట, దద్దుర్లు నుండి రక్షిస్తాయి. గులాబీ రేకులను మీ జుట్టుకు అప్లై చేయడం వల్ల మీ స్కాల్ప్ చాలా కాలం పాటు హైడ్రేట్ గా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. జుట్టు పెరుగుదల



కోసం గులాబీ రేకులను ఉపయోగించవచ్చు. దీని కోసం, కొన్ని గులాబీ రేకులను తక్కువ మంటపై ఉడికించుకోవాలి. ఇలా చల్లారిన తర్వాత దానితో తలకు మసాజ్ చేయాలి. గులాబీ రేకుల హెయిర్ మాస్క్ కోసం దానిని రుబ్బుకోవాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌లో కలబంద జెల్, పెరుగు కలుపుకోవాలి. వారానికి ఒకటి లేదా రెండుసార్లు జుట్టుకు అప్లై చేయండి. రోజ్‌మెరీ హెయిర్ ఆయిల్‌లో గులాబీ రేకులను వేసి అప్లై చేయవచ్చు. దీని కోసం, మీరు గులాబీ రేకులను మెత్తని పేస్ట్‌లా చేసుకుని ఆయిల్ కలిపి జుట్టుకు అప్లై చేసుకుంటే సరిపోతుంది. గులాబీ రేకులతో హెయిర్ స్ప్రేని కూడా తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం కొన్ని గులాబీ రేకులను రెండు గ్లాసుల నీటిలో వేసి మరిగించుకుని చల్లార్చి స్ప్రే బాటిల్‌లో నిల్వ చేసుకుని వాడొచ్చు. కొబ్బరి నూనెలో గులాబీ రేకులను కలిపి వేడి చేసి, చల్లరిన తరువాత తలకు రాసుకోవటం వల్ల మెదడు చల్లబడి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. ఆరోగ్యాన్ని, చర్మ సౌందర్యాన్ని కాపాడడంలో కూడా గులాబీలు అద్భుత ప్రయోజనాలు కలిగి ఉంది.

## అందానికి ఆవిరి

తొలిఅడుగు, ఆరోగ్యం : దాడిచేస్తాయి. కొన్నిరకాల రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయి. సహజసిద్ధమైన ఉత్పత్తులు ధర ఎక్కువ. ఇంట్లోనే తయారు చేసుకుందామంటే..



శ్రమ ఎక్కువ. ఈ సమస్యలన్నిటికీ 'ఆవిరి' చెక్ పెడుతుందని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. రెండు రోజులకు ఒకసారి ముఖానికి ఆవిరి పట్టిస్తే.. అందం రెట్టింపు అవుతుంది. ఆవిరి పట్టడం వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి. లోపలి పొరల్లో పేరుకున్న దుమ్మూ, ధూళి తొలగిపోతుంది. మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను తొలగించడంలో ఆవిరి సమర్థంగా పనిచేస్తుంది. బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్‌నూ ఆవిరి నిర్మూలిస్తుంది. రెగ్యులర్‌గా ఆవిరి పడితే.. ముఖంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. చర్మం బిగుతుగా మారడంతోపాటు ముఖం సహజసిద్ధమైన కాంతిని సంతరించుకుంటుంది. ఆవిరి పట్టడం వల్ల కొలాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా, చర్మం మరింత యవ్వనంగా కనిపిస్తుంది. రకరకాలుగా.. రెండు గ్లాసుల నీటిలో కొన్ని గులాబీ రేకులు వేసి మరిగించాలి. ఆ నీటితో ఆవిరి పడితే.. ముఖం మరింత కాంతిమంతంగా కనిపిస్తుంది. రెండు గ్లాసుల నీటిని వేడిచేసి.. అందులో గ్రీన్‌టీ బ్యాగును ఉంచి ఆవిరి పట్టుకోండి. దీంతో ముఖ వర్చస్సు పెరుగుతుంది. నీటిలో రెండుమూడు తులసి ఆకులతోపాటు చిటికెడు పసుపు కలిపి ఆవిరి పడితే.. మొటిమలు తగ్గుముఖం పడుతాయి. చర్మం మెరిసిపోతుంది. ఆవిరి పట్టే నీటిలో రెండు చుక్కల కొబ్బరి నూనె వేస్తే.. చర్మం ఎక్కువ సమయంపాటు తేమగా ఉంటుంది. అయితే, ఎగ్జిమా, సొరియాసిస్, డెర్మటైటిస్ లాంటి సమస్యలు ఉన్నవారు 'ఆవిరి'కి దూరంగా ఉండటమే మంచిది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఇద్దరితో సినిమా అంటే టాస్క్ తప్పదు



తొలిఅడుగు, సినిమా : సినిమాల షూటింగ్ సందర్భంగా స్టార్ హీరోలకు అన్నీ కంఫర్టబుల్‌గా ఉండేలా చూసకుంటారు నిర్మాతలు. వాళ్ల వీలును బట్టే షూటింగ్స్ ఉంటాయి. మిగతా ఆర్టిస్టుల డేట్లను కూడా అందుకు తగ్గట్లే సర్దుబాటు చేస్తారు. స్టార్లు సాధారణంగా ఒక సమయంలో ఒకే సినిమా చేస్తుంటారు కాబట్టి వాళ్లకు పెద్ద ఇబ్బంది కూడా ఉండదు. కానీ హీరోయిన్లు, మిగతా ఆర్టిస్టుల పరిస్థఇతి ఇలా ఉండదు. వాళ్లు ఒకే సమయంలో వేర్వేరు చిత్రాల్లో నటిస్తుంటారు. ఆయా సినిమాలకు తగ్గట్లు డేట్లు సర్దుబాట్లు చేసుకోవాలి. కొన్నిసార్లు ఒకే రోజు రెండు మూడు సినిమాల షూటింగ్‌ల్లోనూ పాల్గొనాలి. రెండు మూడు షిఫ్టుల్లోనూ పని చేయాలి. ఐతే ఒకే సిటీలో షూట్ అంటే ఒకే కానీ.. వేర్వేరు చోట్ల చిత్రీకరణ అంటే ఇబ్బంది తప్పదు.తెలుగులో బిజీ హీరోయిన్‌గా ఉన్న బాలీవుడ్ భామ నిధి అగర్వాల్ ఇప్పుడు ఇలాంటి ఇబ్బందే ఎదుర్కొంటోంది. ఒకేసారి పవన్ కళ్యాణ్ చిత్రం 'హరిహర వీరమల్లు', ప్రభాస్ మూవీ 'రాజాసాబ్' లో నటిస్తోందామె. ఈ రెండు చిత్రాల షూటింగ్ కోసం తాను ఎంత కష్టపడుతోందో ఆమె ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది. "పవన్ కళ్యాణ్, ప్రభాస్‌ల సినిమాల్లో ఒకేసారి నటించడం నా అదృష్టం. అందుకోసం ఎంత కష్టమైనా పడడానికి సిద్ధం. 'హరిహర వీరమల్లు' సినిమా షూట్ విజయవాడలో చేస్తున్నారు. నేను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆ సినిమా షూట్‌లో పాల్గొంటున్నా. మధ్యాహ్నం 2-3 మధ్య ఫ్లైట్ ఎక్కి హైదరాబాద్ వస్తున్నా. అక్కడ సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10-11 వరకు 'రాజాసాబ్' షూటింగ్ జరుగుతోంది.

# సైఫ్ మీద దాడి షాక్ అయిన తారక్



తొలిఅడుగు, సినిమా : బాలీవుడ్ ఉలిక్కిపడింది. అత్యంత కట్టుదిట్టమైన సెక్యూరిటీ మధ్య విలాసవంతమైన భవంతులు, అపార్ట్ మెంట్లలో నివసించే స్టార్ హీరోలకు సైతం ప్రమాదాలు పొంచి ఉంటాయని తాజా ఉదంతం చాటుతోంది. ఇవాళ తెల్లవారకముందు 2.30 గంటల ప్రాంతంలో ముంబై బాంద్రాలో ఉండే సైఫ్ అలీ ఖాన్ ఇంటి దోపిడీకి ప్రయత్నించిన ఘటనలో తనకు తీవ్ర గాయాలు కలగడం ఆందోళన రేకెత్తిస్తోంది. పోలీసులు చెబుతున్న దాని ప్రకారం దొంగ చొరబడ్డాక ఇద్దరి మధ్య ఘర్షణ చెలరేగిందని, అతను పొడిచాడా లేక ఆత్మరక్షణలో ప్రతిఘటించిన సైఫ్ కు అందులో భాగంగా గాయాలయ్యాయా అనే దాని మీద విచారణ జరుగుతోంది. ఘటన జరిగిన గంటలోపే కుటుంబ సభ్యులు లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. భార్య కరీనా కపూర్ తో పాటు ఇద్దరు పిల్లలు అదే సమయంలో ఇంట్లోనే ఉన్నప్పటికీ ఎలాంటి ముప్పు జరగలేదు. సైఫ్ కేకలు విన్నాక హుటాహుటిని హాస్పిటల్ కు తీసుకెళ్లారు.మొత్తం ఆరు చోట్ల కత్తిపోట్లు ఉన్నాయని, వాటిలో రెండు తీవ్ర స్థితిని సూచిస్తున్నాయని డాక్టర్స్ రిపోర్ట్. సర్జరీ అయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెబుతున్నారు. కపూర్, ఖాన్ ఫ్యామిలీ తరపున ఒక ప్రెస్ నోట్ వదిలారు. పోలీస్ కేసు కావడం వల్ల వదంతులు నమ్మవద్దని, చికిత్స కొనసాగుతోందని, సంయమనం పాటించాలని కోరారు.దేవరలో సైఫ్ అలీ ఖాన్ విలన్ గా నటించినప్పటి నుంచి అనుబంధం ఏర్పరుచుకున్న జూనియర్ ఎన్టీఆర్ ఘటన గురించి తెలిసిన వెంటనే క్షేమం కోరుకుంటూ ఎక్స్ ద్వారా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాడు. ముంబైలో ఉన్న ఇతర హీరోలు నటీనటులు వెంటనే లీలావతికి వెళ్లి సైఫ్ యోగక్షేమాలు తెలుసుకునే పనిలో పడ్డారు. ఆ మధ్య షారుఖ్, సల్మాన్ లకు ఇలాంటివి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు చెప్పడం సంచలనం రేపింది. భద్రత కూడా పెంచారు. కానీ అనూహ్యంగా సైఫ్ మీద అటాక్ జరగడం ఎవరూ ఊహించనిది. కేవలం దొంగతనమా లేకా ఇంకేదైనా కుట్రకోణం ఉందానేది ఇన్వెస్టిగేషన్ లో తేలుతుంది.



# 2019 సంక్రాంతి రిపీట్..

తొలిఅడుగు, సినిమా : ఆరేళ్లు వెనక్కి వెళ్తే.. 2019 సంక్రాంతికి మూడు పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిలో బడ్జెట్, అంచనాల పరంగా పెద్ద సినిమా అంటే.. 'వినయ విధేయ రామ', యన్.టి.ఆర్: కథానాయకుడు, ఎఫ్-2 తర్వాతి స్థానాల్లో నిలిచాయి. కానీ బాక్సాఫీస్ ఫలితం మాత్రం తిరగబడింది. 'ఎఫ్-2' అంచనాలను మించిపోయి బ్లాక్ బస్టర్ అయింది. 'వినయ విధేయ రామ' పెద్ద డిజాస్టర్‌గా నిలిచింది. 'యన్.టి.ఆర్' సినిమాకు టాక్, ఓపెనింగ్స్ బాగున్నా.. తర్వాత నిలబడలేకపోయింది. చివరికి అదీ ఫ్లాప్ మూవీగానే నిలిచింది. కట్ చేస్తే ఇప్పుడు 2025 సంక్రాంతి వచ్చింది. మళ్లీ అదే ముగ్గురు హీరోల సినిమాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. 2019 సంవత్సరంలో మాదిరే ఈసారి కూడా వెంకీ సినిమానే సంక్రాంతి విజేతగా నిలుస్తుండడం విశేషం.ముందు నుంచి మంచి హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం బంపర్ ఓపెనింగ్స్‌తో మొదలైంది. ఇది సంక్రాంతి విన్నర్‌గా నిలవడం లాంఛనమే. ఐతే మిగతా రెండు చిత్రాల విషయానికి వస్తే.. బాలయ్యకు ఈసారి ఫెయిల్యూర్ ఎదురు కాలేదు. 'డాకు మహారాజ్' కూడా బాగా ఆడుతోంది. మాస్ ఈ చిత్రానికి బాగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా సూపర్ హిట్ దిశగా దూసుకెళ్తోంది.ఇక చరణ్‌కు మాత్రం 'గేమ్ చేంజర్' ఒకింత నిరాశనే మిగిల్చేలా కనిపిస్తోంది. 'వినయ విధేయ రామ' లాగా ఈ చిత్రానికి పూర్తి నెగెటివ్ టాక్ ఏమీ రాలేదు. కానీ టాక్ మరీ గొప్పగా కూడా లేదు. బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమా పడుతూ లేస్తూ సాగుతోంది. వసూళ్లు యావరేజ్‌గా ఉన్నాయి కానీ.. అంతిమంగా బాక్సాఫీస్ టార్గెట్లను ఈ చిత్రం అందుకునేలా కనిపించడం లేదు.

# చైతుకి అసలా టెన్షనే అక్కర్లేదు



తొలిఅడుగు, సినిమా : విపరీతమైన ఆలస్యం, వాయిదాలతో ఫ్యాన్స్ మనోభావాలతో ఆడుకున్న అజిత్ విడాముయార్చి ఫిబ్రవరి 6 విడుదల కానుంది. ఇవాళ వదిలే ట్రైలర్ లో రిలీజ్ డేట్ అఫీషియల్ గా అనౌన్స్ చేయబోతున్నారని చెన్నై రిపోర్ట్. అయితే ఇక్కడ నాగ చైతన్య ప్రస్తావన ఎందుకంటే తండేల్ ఒక్క రోజు తర్వాత ఫిబ్రవరి 7 రానున్న సంగతి తెలిసిందే.చైతు కెరీర్ లోనే ఇది అత్యంత భారీ బడ్జెట్ మూవీ. పైగా మొదటిసారి ప్యాన్ ఇండియా స్కేల్ లో అన్ని బాషల ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. సో తనకు సోలో రిలీజ్ కావడం చాలా కీలకం. మరి హఠాత్తుగా అజిత్ వస్తే ఎలానేది అక్కినేని అభిమానుల డౌట్.కానీ ఇక్కడ మరీ టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. ఎందుకో చూద్దాం. విడాముయార్చి ఒక స్టైలిష్ యాక్షన్ ఎంటర్ టైనర్. హాలీవుడ్ రేంజులో తీశారు. కమర్షియల్ ఎలిమెంట్స్ కన్నా క్లాస్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే అంశాలు ఎక్కువగా ఉంటాయి. అనిరుద్ రవిచందర్ సంగీతం కూడా గొప్ప మేజిక్ చేయకపోవచ్చు. కానీ తండేల్ అలా కాదు. ఫక్తు ఎమోషనల్ కం యాక్షన్ లవ్ స్టోరీ. దేవిశ్రీ ప్రసాద్ పాటలు, సముద్రం, సాయిపల్లవి పాత్ర, చైతు మ్యానరిజంస్, పాకిస్థాన్ బ్యాక్ డ్రాప్, ఫ్రెండ్ షిప్ యాంగిల్ ఇలా బోలెడున్నాయి.

# గౌతమ్ గంభీర్ కోచ్ పదవి.. ఛాంపియన్స్ ట్రోఫీలో రాణిస్తేనే!




తొలిఅడుగు డెస్క్ భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను భారత మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్‌తో పోల్చుతున్నారు. టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో అంతా సవ్యంగా సాగడం లేదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చే నెల ఫిబ్రవరి 19 నుండి పాకిస్థాన్‌లో జరగనుంది. అయితే భారత్‌కు సంబంధించిన అన్ని మ్యాచ్‌లు యూఏఈలోనే జరుగుతాయి. ప్రధాన కోచ్‌గా గంభీర్‌కు ఇదే మొదటి, చివరి టోర్నీ కావచ్చు. ఎందుకంటే అతని కోచింగ్‌లో టీమ్ ఇండియా బ్యాటింగ్ టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో అతని ప్రదర్శన తర్వాత గంభీర్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా రాణించలేకపోతే ప్రధాన కోచ్‌కు కూడా ముప్పు వాటిల్లుతుందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అతని కాంట్రాక్ట్ 2027 ప్రపంచకప్ వరకు ఉంది. క్రీడల్లో ఫలితాలు చాలా ముఖ్యమైనవి. ఇప్పటి వరకు గంభీర్ ఫలితాలు అనుకూలంగా లేవు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా నుండి సూపర్ స్టార్ సంస్కృతిని అంతం చేయాలనుకుంటున్నారు. దీని గురించి బీసీసీఐ ప్రతినిధి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సూపర్ స్టార్ సంస్కృతిని గౌతమ్ గంభీర్ అంతం చేయాలనుకుంటున్నాడు. అయితే ఈ విషయంలో అతను, సీనియర్ ఆటగాళ్లు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా హోటళ్లలో.. ప్రాక్టీస్ సమయంలో ఆటగాళ్లు తమ డిమాండ్‌లను బయటపెట్టినందున గంభీర్ ఈ సంస్కృతికి స్వస్తి చెప్పాలనుకుంటున్నాడని ఆయన పేర్కొన్నారు. గౌతమ్ గంభీర్‌పై మాజీ సెలెక్టర్లు పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మీరు రవిశాస్త్రిలా మీడియా స్నేహపూర్వకంగా ఉండి ఆటగాళ్లకు ఆల్ఫా మేల్ ఇమేజ్ తెచ్చే ప్రకటనలు చేయవచ్చని సూచించారు. రాహుల్ ద్రవిడ్, గ్యారీ కిర్‌స్టన్ లేదా జాన్ రైట్‌లా మౌనంగా ఉండి ఆటగాళ్లను హెడ్‌లైన్స్‌లో ఉండనివ్వాలని తెలిపారు. గ్రెగ్ చాపెల్ శైలి భారతదేశంలో అస్సలు పని చేయదని.. గంభీర్‌ను చాపెల్‌తో పోల్చినట్లు నివేదికలు వచ్చాయి. ఇదే సమయంలో దీజజ× కూడా గంభీర్‌తో కలత చెందింది. ఎందుకంటే అతని వ్యక్తిగత సహాయకుడు ఆస్ట్రేలియాలో ప్రతిచోటా జట్టుతో ఉండటంతో బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది.

# మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అతిపెద్ద విజయాన్ని సాధించిన టీమిండియా!



తొలిఅడుగు డెస్క్ వన్డే క్రికెట్ చరిత్రలో భారత మహిళా క్రికెట్ జట్టు అతిపెద్ద విజయాన్ని సాధించింది. ఐర్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 304 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి స్కోరు బోర్డులో 435 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా ఐర్లాండ్ జట్టు మొత్తం 131 పరుగులకే కుప్పకూలింది. బ్యాటింగ్‌కు దిగిన ప్రతీకా రావల్ 154 పరుగులు చేయగా, కెప్టెన్ స్మృతి మంధాన 135 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. బౌలింగ్‌లో దీప్తి శర్మ మూడు వికెట్లు పడగొట్టింది. ఈ విజయంతో భారత జట్టు 3-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. టీమ్ ఇండియా ఇచ్చిన 436 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఐర్లాండ్ జట్టు మొత్తం 131 పరుగులకే కుప్పకూలింది. ఐర్లాండ్ బ్యాట్స్‌మెన్లలో ఏడుగురు రెండంకెల స్కోరును కూడా దాటలేకపోయారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్ ఖాతా తెరవలేకపోయారు. బౌలింగ్‌లో భారత్ తరఫున దీప్తి శర్మ 8.4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, తనూజ రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో భారత జట్టు ఐర్లాండ్‌ను ఓడించి 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు ప్రతీకా రావల్, కెప్టెన్ స్మృతి మంధాన శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 233 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రతీక 129 బంతులు ఎదుర్కొని 154 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. కాగా.. మంధాన కేవలం 70 బంతుల్లోనే సెంచరీ సాధించింది. భారత కెప్టెన్ 80 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 135 పరుగులతో బలమైన ఇన్నింగ్స్ ఆడింది. అదే సమయంలో రిచా ఘోష్ కూడా బ్యాట్‌తో రాణించింది. 42 బంతుల్లో 59 పరుగులతో వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడింది. ప్రతీక, మంధానల బ్యాటింగ్ కారణంగా భారత జట్టు వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించింది. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 435 పరుగులు చేసిన టీమిండియా స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. పురుషుల జట్టు 14 ఏళ్ల రికార్డును కూడా టీమిండియా మహిళలు బద్దలు కొట్టారు. 2011లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో పురుషుల జట్టు 5 వికెట్లు కోల్పోయి మొత్తం 418 పరుగులు చేసింది. వన్డేల్లో భారత జట్టు 400 పరుగుల మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి.

# టీమిండియా ఆటగాళ్లకు బీసీసీఐ షాక్..! మళ్లీ అమలులోకి యో యో టెస్ట్..?



తొలిఅడుగు, ఢిల్లీ : టీమిండియా వరుస సిరీస్‌లలో ఓటమి చవిచూసింది. మరీ ముఖ్యంగా హెడ్‌కోచ్‌గా గంభీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత క్రికెట్ జట్టు ప్రదర్శన ఏమాత్రం బాగా లేదు. ఆటగాళ్ల పేలవమైన ఫామ్ కారణంగా వరుస సిరీస్‌లలో పరాజయం పాలైంది. ఈ క్రమంలో బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా కొనసాగిన సమయంలో అమలులో ఉన్న పాత ఫిట్‌నెస్ టెస్ట్ రూల్స్‌ను తిరిగి ప్రవేశపెట్టేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తుందని సమాచారం. అయితే, ఆటగాళ్లపై పనిభారం, ప్రయాణాన్ని పరిగణలోకి తీసుకొని బోర్డు గతంలో అమలులో ఉన్న యో-యె ఫిట్‌నెస్ టెస్ట్‌ను రద్దు చేసింది. ఈ తాజాగా ఈ విధానాన్ని మళ్లీ తీసుకురావాలని యోచిస్తున్నట్లుగా బీసీసీ వర్గాలు తెలిపాయి. కఠినమైన ఫిట్‌నెస్ టెస్ట్‌తో ఆటగాళ్లు ఇబ్బందులుపడుతున్నారనే కారణంతో యో యో టెస్ట్‌ను బీసీసీఐ పక్కన పెట్టింది. తాజాగా ఐదైనా సిరీస్ కోసం జట్టును ప్రకటించే సమయంలో తప్పనిసరిగా ఫిట్‌నెస్‌ను పరిశీలించేందుకు యో యో టెస్ట్ నిర్వహించాలని వైద్యబృందం నుంచి సూచించినట్లుగా సమాచారం. దాంతో బీసీసీఐ యో యో టెస్ట్‌ను తప్పనిసరి చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. క్రికెటర్లు బిజీ షెడ్యూల్‌తో ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో ఫిట్‌నెస్ టెస్ట్‌పై బీసీసీఐ ఉదాసీనంగా వ్యవహరిస్తూ వచ్చింది. తాజాగా ఆటగాళ్ల ఫామ్ లేమితో పాటు తరుచూ ఆటగాళ్లు గాయాలకు గురవుతుండడం ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ క్రమంలో మళ్లీ బీసీసీఐ కఠినమైన యో యో టెస్ట్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇటీవల వరుస సిరీస్‌లలో టీమిండియా ఓటమిపాలైన నేపథ్యంలో బీసీసీఐ తప్పనిసరిగా ఆటగాళ్లు అందరూ దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేక పరిస్థితుల్లో అనుమతి తీసుకున్న ఆటగాళ్లు తప్ప.. మిగతా వారంతా తప్పనిసరిగా దేశవాళీలో ఆడాల్సిందే. మరో వైపు జట్టు పని విధానంలో బీసీసీఐ పలు మార్పులు చేయబోతున్నట్లు తెలుస్తున్నది.

# సిన్నర్ ముందంజ

తొలిఅడుగు, మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇటలీ కుర్రాడు యానిక్ సిన్నర్.. టైటిల్ నిలబెట్టుకునే దిశగా మరో ముందడుగు వేశాడు. గురువారం ఇక్కడి రాడ్‌లీవర్ ఎరీనాలో జరిగిన పురుషుల రెండో రౌండ్‌లో ఒకటో సీడ్ సిన్నర్ 4-6, 6-4, 6-1, 6-3తో ట్రిస్టన్ (ఆస్ట్రేలియా)ను ఓడించాడు. గత మ్యాచ్‌లో అలవోకగా నెగ్గిన సిన్నర్ రెండో రౌండ్‌లో మాత్రం తొలి సెట్‌ను కోల్పోయాడు. కానీ ఆ తర్వాత అతడి జోరుకు ట్రిస్టన్ తేలిపోయాడు. మ్యాచ్‌లో సిన్నర్ 14 ఏస్‌లు, 42 విన్నర్లు కొట్టాడు. టైటిల్ ఫేవరెట్లలో ఒకడిగా ఉన్న డేనియల్ మెద్వెదెవ్ 3-6, 6-7 (4/7), 7-6 (10/8), 6-1, 6-7 (7/10)తో లర్నర్ టియెన్(అమెరికా) చేతిలో అనూహ్య ఓటమి ఎదుర్కొన్నాడు. మిగిలిన మ్యాచ్‌లలో 17వ సీడ్ అమెరికా ఆటగాడు ఫ్రాన్సెస్ టియోఫి 7-6 (7/3), 4-6, 6-3, 4-6, 1-6తో ఫాబియన్ (హంగేరి) చేతిలో ఓడాడు. మరో అమెరికా కుర్రాడు టేలర్ ఫ్రిట్జ్ 6-2, 6-1, 6-0తో క్రిస్టియన్ గారియన్ (చిలీ)ను చిత్తు చేశాడు.

**స్వియాటెక్ జోరు**

మహిళల సింగిల్స్‌లో పోలండ్ సంచలనం ఇగా స్వియాటెక్ జోరు కొనసాగిస్తోంది. రెండో రౌండ్‌లో స్వియాటెక్ 6-0, 6-2తో రెబెక స్రమ్‌కొవ(స్లోవేకియా)పై అలవోక విజయం సాధించింది. తొలి సెట్‌ను 26 నిమిషాల్లోనే ముగించిన ఆమె ప్రత్యర్థికి ఒక్క పాయింట్ కూడా దక్కనివ్వలేదు. గంటా 9 నిమిషాల్లోనే స్వియాటెక్ మ్యాచ్‌ను గెలుచుకుంది. మూడో రౌండ్‌లో ఆమె బ్రిటన్ అమ్మాయి ఎమ్మా రదుకానుతో తలపడనుంది. నాలుగో సీడ్ జాస్మిన్ పాలోని (ఇటలీ)6-2, 6-3తో రెనట (మెక్సికో)పై గెలిచింది. ఆరో సీడ్ ఎలీనా రిబాకినా 6-0, 6-3తో ఇవా జోవిక్ (అమెరికా)ను చిత్తుచేసింది.

**రెండో రౌండ్‌కు బాలాజీ**

ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత్ తరఫున ఆటగాళ్లంతా ఒక్కొక్కరుగా తొలి రౌండ్‌లోనే వెనుదిరుగుతున్నప్పటికీ డబుల్స్ విభాగంలో శ్రీరామ్ బాలాజీ- రెయెస్ వరెల (మెక్సికో) జోడీ రెండో రౌండ్‌కు చేరింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఈ ఇండో-మెక్సికన్ జంట 6-4, 6-3తో రాబిన్ హాసె (డచ్)- అలెగ్జాండర్(కజకిస్థాన్) ద్వయాన్ని ఓడించింది.

**లాస్ ఏంజెల్స్ బాధితులకు ఫ్రిట్జ్ అండ..**

మెల్‌బోర్న్: గత కొద్దిరోజులుగా యూఎస్‌ఏలోని లాస్ ఏంజెల్స్‌లో చెలరేగుతున్న కార్చిచ్చుతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులవుతున్న నేపథ్యంలో ఆ బాధితులకు అమెరికా టెన్నిస్ ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్ అండగా నిలిచాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో తాను గెలవబోయే ప్రైజ్‌మనీని లాస్ ఏంజెల్స్ బాధితులకు అందజేయనున్నట్టు ఫ్రిట్జ్ తెలిపాడు. ఫ్రిట్జ్ కాలిఫోర్నియాలోనే పుట్టి పెరిగాడు. ఈ టోర్నీలో అతడితో పాటు పలువురు ఇతర ప్లేయర్లు సైతం లాస్ ఏంజెల్స్‌కు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.